News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :168 | ఖమ్మం | ఆదివారం, జూలై 26, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

‘విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం’.. తీవ్రంగా బాధపడ్డా: ధర్మేంద్ర

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంతో అనుబంధం

నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి

# సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.

2



## ‘మేం సాధించాం ఇది విద్యార్థుల విజయం’

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సీజేపీ హర్షం

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు

ప్రజాస్వామ్యం విజయమంటూ విపక్షాల స్పందన

2

## ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా

విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగు

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతించిన రాహుల్‌గాంధీ

దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూసి గర్విస్తున్నామని వెల్లడి



2



## ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్

- ఇందిరమ్మ ఇళ్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక కాల్ సెంటర్
- 040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి
- దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు, ఇతర పత్రాలు అవసరం లేదు
- ఇల్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్ వెనక్కి వస్తుంది
- లబ్ధిదారుడు రూ.6 లక్షలు చెల్లిస్తే చాలు, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ
- ఇల్లు రాకపోతే అదే ఖాతాకు తిరిగి చెల్లిస్తామన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్

ప్రజాప్రభుత్వంలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్స్‌పై వస్తున్న సందేహాల నివృత్తికి ప్రత్యేక కాల్ సెంటర్ హెల్ప్‌లైన్‌ను గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు కార్యాలయంలో ప్రారంభించిన హెల్ప్‌లైన్ సెంటర్‌లో పథకంపై ప్రజల్లో ఎలాంటి గందరగోళం, వివరాలు 2లో..

## దేశ భవిష్యత్ అంతా యువతరానిదే



- జెన్ జీ పోరాటానికి ప్రధాని మోదీ తలవంచారు
- నీట్ పేపర్ లీక్, విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ నేతృత్వంలో ర్యాలీ
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, విద్యార్థులు

హైదరాబాద్

చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన అమానుష లాఠీచార్జీని నిరసిస్తూ, విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్? కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, వివరాలు 2లో..



## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

- ఆందోళనను విరమించిన సీజేపీ
- విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వం
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం



## వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!

- ప్రజా పరీక్షల బిల్లుకు మరింత పదును
- ఇకపై పేపర్ లీకైతే 10 ఏళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా!
- ప్రశ్నా పత్రాల లీక్, పరీక్షల్లో అక్రమ పద్ధతులు, మోసాలకు పాల్పడిన వారికి ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలుశిక్ష
- సర్వీస్ ప్రొవైడర్లపై జరిమానాను రూ. కోటి నుంచి రూ.5 కోట్లకు పెంపు

## ఆన్‌లైన్ గేమ్‌లు ఆడేవారి బ్యాంకు అకౌంట్స్ క్లోజ్!

- సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులే కారణం
- మ్యూల్ ఖాతాల స్థానే సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు
- గేమింగ్ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్న నేరగాళ్లు
- లేదంటే అలాంటి కంపెనీల స్థాపన - దోచుకున్న డబ్బు లాభాల పేరుతో మళ్లింపు



# సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల కు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగు తున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశ యువత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకోకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నీట్ వివాదాన్ని కొన్ని శక్తులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశ ఐక్యత, యువత భవిష్యత్తు కాపాడటం అందరి బాధ్యత అని తన రాజీనామా లేఖలో వివరించారు.



తన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ విద్యా రంగంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బలమైన దేశానికి బలమైన విద్యా వ్యవస్థ పునాది అని తాను ఎప్పుడూ నమ్ముతానని చెప్పారు. నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు బయటపడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించిందని ప్రధాన్ తెలిపారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, పరీక్షను రద్దు చేయడం, తిరిగి పరీక్ష నిర్వహణకు తేదీ ప్రకటించడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

**'లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం'**

నీట్ పరీక్షకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్ష వివాదం కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదనే ఉద్దేశంతో పనిచేశానని తెలిపారు. నీట్ ఫలితాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పలువురు విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. అయితే కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

**పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు**

దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. పేపర్ లీక్‌లను నియంత్రించేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవల నీట్ వ్యవహారంపై దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఢిల్లీ జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగాయి. విద్యార్థుల న్యాయం కోసం వివిధ సంఘాలు కూడా ఉద్యమించాయి.

**'వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్'**

నీట్ పరీక్ష నిర్వహణలో మార్పులు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే అంశంపై చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. పరీక్షా విధానంలో పారదర్శకత పెంచడం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపడుతున్నట్లు చెప్పారు. రాజీనామా లేఖలో ప్రధాని నరేంద్ర మోదీకి ధర్మేంద్ర ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెప్పారు. దేశ సేవ తన జీవితంలో అత్యంత ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు.

# ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా

కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ప్రధాన్ రాజీనామాతో దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో తొలి అడుగు పడిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన పోరాటాన్ని చూసి గర్విస్తున్నామని అన్నారు. వీధుల్లోకి వచ్చి పోరాడిన యువతకు, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామా చేసినప్పటికీ, మరో రెండు డిమాండ్ మిగిలే ఉన్నాయని రాహుల్ అన్నారు. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని, నిరసనకారులపై జరిగిన లాఠీఛార్జీపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు సమయం అసన్నమైందని రాహుల్‌గాంధీ అన్నారు.

"ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో కీలక ముందడుగు. ప్రజాస్వామ్యం, దేశ భవిష్యత్తు, రాజ్యాంగ పరిరక్షణ కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన ప్రతి విద్యార్థికి నా అభినందనలు. మిమ్మల్ని చూస్తుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది. కేంద్రం చేతిలో దాడులు, అణచివేతకు గురవుతున్న రైతులు, కార్మికులు, పేదలు- ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి ఇదొక సంకేతం. ఎదిరించి నిలబడటంలోనే ధైర్యం, విజ్ఞత ఉన్నాయి . భయపడకండి, ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదాం. ఇంకా రెండు డిమాండ్లు నెరవెర్చాల్సి ఉంది. మొదటిది : విద్యార్థుల వైపు వేలు లెవనెత్తి, వారిని కొట్టిన ప్రతి ఒక్కరినీ బాధ్యులను చేయాలి. రెండోది : కనీస గౌరవంతో విద్యార్థులకు ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి."

**మోదీ ప్రభుత్వానికి మేలుకొలుపు**

ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభంలో ఉందని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో నిరుద్యోగం సంక్షోభస్థాయికి చేరిందని పేర్కొన్నారు. ఒక దేశాన్ని, వ్యవస్థలను నడిపే తీరు ఇది కాదని విమర్శించారు. దేశంలో విద్యా వ్యవస్థ, మీడియా, సమాఖ్య వ్యవస్థలు గాడితప్పాయన్నారు. విద్యార్థుల ఆందోళనలు దేశంలో ఉన్న



తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనమని, మోదీ ప్రభుత్వానికి ఇది ఒక మేలుకొలుపు అని పేర్కొన్నారు. ఈ సంక్షోభాలను పరిష్కరించే వరకు కాంగ్రెస్ ఆందోళన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులపై జరిపిన అణిచివేతను సోమవారం పార్లమెంటులో ప్రశ్నిస్తామని అన్నారు. విద్యార్థులపై జరిగిన దాడులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యుడని ఆరోపించారు. అమిత్ షా వైఖరిని పార్లమెంటులో ప్రశ్నిస్తామని రాహుల్ స్పష్టం చేశారు.

**విద్యావ్యవస్థలోకి ఆర్ఎస్ఎస్**

"మన దేశ విద్యావ్యవస్థ గొప్పదని ప్రపంచమంతా పేరుంది. కానీ దీనిని క్రమంగా ప్రైవేటీకరణ చేస్తున్నారు. నిరుద్యోగం పెరగడంతో యువత ఆగ్రహంతో ఉన్నారు. అందుకే విద్యావ్యవస్థ ప్రక్షాళన జరగాలని యువత కోరుకుంటున్నారు. కానీ మన విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ ప్రభావితం చేస్తోంది. విద్యా వ్యవస్థలోకి ఆర్ఎస్ఎస్ దొడ్డిదారిన చొరబడి, చెరబట్టింది. అందుకే దేశ విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల నుంచి విముక్తం చేయాల్సిన అవసరం ఉంది. తాజాగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, వీరి డిమాండ్లకు కేంద్రం ఒప్పుకోవడం అనేది విద్యార్థుల సాధించిన ఘనవిజయం" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**యువత దెబ్బకు కదిలిన అధికార పీఠం!**

బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికార పీఠాన్ని యువత కదిలించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. విద్యావ్యవస్థను సరిదిద్దాలని కోరుతూ వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత చివరకు విజయం సాధించారని కొనియాడారు. ఈ అవినీతి ప్రభుత్వం కారణంగా తమ బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులకు ఇది గొప్ప ఊరట అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ యువతరానికి క్షమాపణలు చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు.

**మా డిమాండ్లకు లిఖితపూర్వక హామీ ఇవ్వాల్సిందే!**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) శనివారం కీలక వ్యాఖ్యలు చేసింది. తమ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే ఈ రోజు సాయంత్రం 6 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన (క్యాండిల్ మార్చ్) నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆ మూడు డిమాండ్లు ఏమిటంటే, 1. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం (ఇది పూర్తయ్యింది.) 2. బలవన్మరణానికి పాల్పడిన నీట్ అభ్యర్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం చెల్లించాలి. 3. నిరసనకారులపై నమోదైన ఎఫ్?ఐఆర్?లు తక్షణం ఉపసంహరించుకోవాలి. ఈ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వకంగా అంగీకరిస్తే, తాము ఇళ్లకు వెళ్లిపోతామని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా పేర్కొన్నారు. ఇక ?కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం అనేది ఒక సాధారణ మానవుడు సాధించిన విజయంగా సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా అభివర్ణించారు. నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థుల నిరసనలు తార స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. దేశ యువత అయోమయ వలయంలో చిక్కుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల విస్తృత ప్రయోజనాలను కాపాడేందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఇది యువత సాధించిన విజయమని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం కొనసాగుతున్న వేళ, పరీక్షల అక్రమాలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం కేంద్రం సిద్ధమైంది. పబ్లిక్ ఎగ్జామ్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026ను కేంద్రం రెడీ చేసింది. ఇప్పటికే కేబినెట్ ఆమోదించిన చట్ట సవరణ ముసాయిదా బిల్లును సోమవారమే పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లు ప్రకారం, పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించారు. జరిమానాను రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేశారు. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను రూ.1కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చారు. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఒక వేళ నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 కోట్ల వరకు జరిమానా విధించను న్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను రూ.1కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది. అంతేకాదు ఇందులో నేరానికి పాల్పడిన సంస్థల ఆస్తుల జప్తు అంశాన్నీ చేర్చింది. ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం, ఓఎంఆర్



లను తారుమారు చేయడం, నకిలీ వెబ్?సైట్లు సృష్టించడం, ఫేక్ అడ్మిట్ కార్డులు జారీ చేయడం మొదలైన 15 అక్రమ కార్యకలాపాలకు తాజా బిల్లు వర్తింపజేస్తున్నట్లు సమాచారం.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టులు**

రోజువారీ విచారణలు జరపడానికి ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు బిల్లులో పేర్కొంది. ఛార్జ్ షీట్ దాఖలైన 3 నెలల్లోపు విచారణ ప్రక్రియను పూర్తి చేసేలా నిబంధన పెట్టింది. ప్రతిపాదిత సవరణ చట్టం అమలులోకి రాకముందే పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించే అధికారాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కల్పించింది. ఫాస్ట్-ట్రాక్ కోర్టు తీర్పులపై దాఖలయ్యే అప్పీళ్లను హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తుల డివిజన్ బెంచ్ విచారించాలని ప్రతిపాదించింది. వీలైనంత వరకు 3 నెలల్లోపు అప్పీళ్లపై నిర్ణయం తీసుకునేలా నిబంధన పెట్టింది. చట్ట సవరణ బిల్లును సోమవారం పార్లమెంటు ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రస్తుతమున్న చట్టం ఏం చెబుతోంది?**

పరీక్ష పేపర్ల లీకేజీ, చీటింగ్ నేరాలకు పాల్పడిన వారికి ముడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చు. సంఘటిత నేరానికి పాల్పడిన ముఠాలకు, సంస్థల సభ్యులకు 5ఏళ్ల నుంచి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.1 కోటి జరిమానా వేసే అవకాశం ఉంది. ఈ చట్టం యూపీఎస్?సీ, ఎస్?ఎస్?సీలతోపాటు, నీట్?-యూజీ, జేఈఈ, సీయూఈటీ పరీక్షలకు వర్తిస్తుంది.

**ఉద్యోగుల తొలగింపు**

నీట్ ఆందోళనల నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నీట్-యూజీ (2026) ప్రశ్నపత్రం లీకేజి వివాదానికి సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లోని 47 మంది సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించారు. వీరిలో కొందరిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తెలిపారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషీని పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేసిన నేపథ్యంలోనే ఈ పరిణామం జరగడం గమనార్హం. దీంతోపాటు ఎన్‌టీఏ అనుసరిస్తున్న ఔట్‌సోర్సింగ్ విధానంలో మార్పులు చేసి, పేపర్ లీకేజికి వీలు లేకుండా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

## మేం సాధించాం.. ఇది విద్యార్థుల విజయం

నీట్ పేపర్ లీక్ వ్యవహరంపై చేపట్టిన విద్యార్థుల ఆందోళనలతో దిగొచ్చిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. మరోవైపు ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) హర్షం వ్యక్తం చేసింది. ఇది విద్యార్థుల విజయమని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మేం దీన్ని సాధించాం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇదే మొదటి రాజీమానా. మనం భయపడకుండా, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే ఎవరి చేతనైనా రాజీనామా చేయించగలమనేదానికి ఇదే నిదర్శనం. శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. ఈ విషయాన్ని మహత్మ గాంధీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలితానిచ్చింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఇది విద్యార్థుల విజయం. ప్రజాస్వామ్యం అంటే ఇదే' అని దీప్కే అన్నారు.

**'మిగిలిన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమం ఆగదు'**

అయితే తమకు రాజకీయాలు అవసరం లేదని దీప్కే అన్నారు. తమ తీసుకొచ్చిన మూడు డిమాండ్లల్లో ఒకటి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనా చేశారని, మిగిలిన రెండు నెరవేరే వరకు వేచి చూస్తామని తెలిపారు. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలని, ఆత్మహత్య చేసుకున్న వారికి పరిహారం వచ్చే వరకు ఈ ఉద్యమం ఆగదని వెల్లడించారు. శనివారం సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దామని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

**స్పందించిన సోనమ్ వాంగ్‌చుక్**

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ స్పందిస్తూ, ఇది నేరుగా ప్రజల నుంచి ఉద్భవించిన ప్రజాస్వామ్య విజయమని అన్నారు. భయాన్ని వీడినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సీజేపీ, జెన్‌జీకి అభినందనలు తెలిపుతూ ఎక్స్?లో పోస్ట్ చేశారు. జవాబుదారీతనం నుంచి ఇప్పుడు సంస్కరణల దిశగా మారిందని అన్నారు.

**ఇది మోదీ మొండితనానికి పరాజయం : ఖర్గే**

మరోవైపు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామపై కాంగ్రెస్ కూడా స్పందించింది. ఇది ప్రజాస్వామ్య విజయమని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్?లో పోస్ట్ చేశారు. విద్యా వ్యవస్థను సరిదిద్దడం కోసం విద్యార్థులు ధైర్యంగా పోరాడారని అన్నారు. ఇది సత్యం సాధించిన విజయమని, ప్రధాని మోదీ మొండితన ఎదుర్కొన్న పరాజయమని అన్నారు. ఇప్పుడు యువతకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిన వంతు వచ్చిందని, వారిపై లాఠీలు, దండాలు, పెల్లెట్? గన్?లను ప్రయోగించిన వారిపై కఠని చర్యలు తీసుకోవాల్సి బాధ్యత కూడా ఆయనదే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి రాజీమానాతో ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం నుంచి నిరవధికంగా తప్పించుకోలేమని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. విద్యా రంగంలో పారదర్శక సంస్కరణలు, సంస్థాగత బాధ్యత ఉండాలని పిలుపునిచ్చారు.

**ప్రజాస్వామ్యం, యువత విజయం : కేజ్రీవాల్**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమ్ ఆద్మీపార్టీ స్వాగతించింది. ఇది విద్యార్థులు, యువత, ప్రజాస్వామానికి లభించిన విజయమని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ప్రభుత్వం ప్రజల వాణిని వినాలని, పేపర్ లీక్‌లను నివారించడానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఎక్స్?లో వీడియో పోస్ట్ చేశారు. యువత ఉద్యమం కారణంగానే మంత్రి రాజీనామాను ప్రభుత్వం అంగీకరించాల్సి వచ్చిందని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ ఉద్యమం ఇప్పుడు ఉద్యోగాల కల్పనకు కూడా విస్తరిస్తుందని, ప్రతి తప్పుకు జవాబుదారీతనం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై శనివారం కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మధ్య జరిగిన చర్చలు ఎట్టకేలకు సఫలమయ్యాయి. సీజేపీ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విద్యార్థులపై పెట్టిన కేసులను క్రమంగా ఎత్తివేస్తామని కేంద్ర



మంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. దిల్లీ, మిగతా రాష్ట్రాల్లో నమోదైన కేసులు ఎత్తివేస్తామని, భవిష్యత్తులోనూ ఎవరినీ కేసులతో వేధించబోమని స్పష్టం చేశారు. అలాగే, బాధిత కుటుంబాలకు పరిహారంపై చర్చించామని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పరీక్షల నిర్వహణ విషయంలో సీజేపీతో చర్చిస్తామని వెల్లడించారు. దిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో కేంద్రం, సీజేపీ మధ్య జరిగిన మూడో విడత చర్చల్లో కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్, సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా పాల్గొన్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం సమావేశ వివరాలను సంయుక్తంగా మీడియాకు వెల్లడించారు.

"నాలుగు పాయింట్ల ప్రధాన సారాంశం ఏమిటంటే నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఉంటే వాటిని ఉపసంహరించుకోవాలి. ఈ కేసులు దిల్లీ పోలీసుల ద్వారా నమోదైనా లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ నమోదైనా సరే ఆ ఎఫ్ఐఆర్ కాపీలను మేము వారికి అందిస్తాం. నిరసనల సమయంలో ఆందోళనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడానికి, వారిపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండటానికి ప్రభుత్వం అంగీకరించింది. భవిష్యత్తులో కూడా ఆందోళనల నిర్వాహకులు, నిరసనకారులపై ఈ కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు చేయకూడదని మేము అంగీకరించాం. వారు ప్రస్తావించిన రెండో అంశం పరిహారానికి సంబంధించినది. ఈ పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం తన వైఖరిని చాలా స్పష్టంగా తెలియజేసింది. నిబంధనలు లోబడి సాధ్యమైనంత పరిహారాన్ని అందిస్తాం."

**'ఆందోళనకారులు తిరిగి ఇళ్లకు వెళ్లిపోండి'**

మరోవైపు, చర్చలు సఫలం కావడంతో ఆందోళన విరమిస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. కేంద్రం తమ డిమాండ్లు నెరవేరుస్తామని మంగళవారం నాటికి గ్యారంటీ ఇస్తామని ప్రకటించడంతో ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోశ్? రంకా ప్రకటించారు. మరోవైపు, తమ ఐదు సూత్రాల డిమాండ్ల పత్రాన్ని ప్రభుత్వానికి సీజేపీ ప్రతినిధులు సమర్పించారు. నాలుగు వారాల తర్వాత తదుపరి విడత చర్చలు జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సీజేపీ ప్రతినిధి అశుతోశ్? రాంకా మాట్లాడారు. "మేము నీట్ బాధితుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం డిమాండ్ చేశాం. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఇది కాకుండా విద్యా, పరీక్షా సంస్కరణల గురించి ప్రస్తావిస్తూ ఐదు సూత్రాల డిమాండ్ల పత్రాన్ని కూడా ప్రభుత్వం ముందు ఉంచాం. ఆ డిమాండ్ల పత్రం గురించి సుమారు నాలుగు వారాల్లో మేం ప్రభుత్వాన్ని మళ్లీ కలుస్తాం. డిమాండ్లకు అంగీకారం లభించింది కాబట్టి నిరసనకారులు వెంటనే తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని మేం కోరుతున్నాం" అని అశుతోశ్? పేర్కొన్నారు.

**కేసుల ఉపసంహరణపై ప్రభుత్వ హామీ**

ఇదిలా ఉండగా, సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "కేవలం దిల్లీలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలన్నింటిలోనూ నిరసనకారులపై దాఖలైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలన్నది మా రెండో డిమాండ్. ప్రభుత్వం ఆ డిమాండ్‌ను కూడా అంగీకరించింది. అంతేకాకుండా, ఉపసంహరణ త్వరలోనే జరుగుతుంది. దాఖలైన అన్ని ఎఫ్ఐఆర్‌ల కాపీలను పంచుకుంటామని ప్రభుత్వం మాకు హామీ ఇచ్చింది. మాకు అందిన చివరి సమాచారం ప్రకారం, దిల్లీలో 15 నుంచి 20 ఎఫ్ఐఆర్‌లు దాఖలయ్యాయి. ఏది ఏమైనా ఉపసంహరణ త్వరలోనే జరుగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది" అని ఆయన పేర్కొన్నారు.

**'ప్రజల హక్కుల రక్షణ భద్రతా దళాలపై ఉంది'**

ఇదిలా ఉండగా, దిల్లీలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనల గురించి తమకు తెలుసని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ప్రతినిధి స్టెఫాన్? డుజారిక్ పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలపాలనుకునే వారిని ఎటువంటి వేధింపులు, అరెస్టులు లేదా గాయాల భయం లేకుండా అనుమతించడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఎక్కడైనా సరే, ప్రజల శాంతియుత నిరసన హక్కులను రక్షించాల్సిన బాధ్యత అక్కడి భద్రతా దళాలపై ఉందని పేర్కొన్నారు.

## మూడు రోజులుగా వృథా అవుతున్న తాగునీటికి అడ్డుకట్ట



**సీకే న్యూస్ ప్రతినిధి పెద్దేముల్, జూలై 25:**వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తా నుంచి పెద్దేముల్ తండా గ్రామానికి వెళ్లే రహదారిపై గత మూడు రోజులుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీరు నిరంతరం వృథాగా పోతుండేది. దీంతో విలువైన తాగునీరు వృథా కావడంతో పాటు స్థానికులు, కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు.ఈ విషయాన్ని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, లీకేజీని తక్షణమే సరిచేయాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ ఫిర్యాదుకు స్పందించిన మిషన్ భగీరథ అధికారులు శనివారం మరమ్మతు పనులు చేపట్టి పైప్‌లైన్ లీకేజీని పూర్తిగా సరిచేశారు.

ఈ సందర్భంగా మిషన్ భగీరథ సూపర్‌వైజర్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి పనులను దగ్గరుండి పర్యవేక్షించడంతో మరమ్మతులు వేగంగా పూర్తయ్యాయి.దీంతో మూడు రోజులుగా కొనసాగుతున్న తాగునీటి వృథాకు అడ్డుకట్ట పడింది.

సమస్య పరిష్కారం కావడంతో ప్రధాన చౌరస్తా పరిసర ప్రాంతాల ప్రజలు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, సకాలంలో స్పందించిన మిషన్ భగీరథ అధికారులకు, మరమ్మతు పనులను సమర్థవంతంగా నిర్వహించిన సూపర్‌వైజర్ శ్రీనివాస్‌కు, సమస్య పరిష్కారానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి పైప్‌లైన్ లీకేజీలు లేదా తాగునీటి సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## షాద్‌నగర్ చౌరస్తాలో వివిధ కుల సంఘాల భారీ ధర్నా

- అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ముందు అక్రమ కట్టడాలు కూల్చాలని డిమాండ్



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 25:**షాద్‌నగర్ పట్టణ ప్రధాన చౌరస్తాలో శనివారం వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. చౌరస్తాలో నెలకొని ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను నిరసనకారులు తీవ్రంగా వ్యతిరేకించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పేరుతో కేవలం అంబేద్కర్ విగ్రహాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సమంజసం కాదని అన్నారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, ముందుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ భవనాలు, దుకాణాలు మరియు ఇతర ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.వారు మాటాడుతూ..

రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని అక్రమ కట్టడాలను ముందుగా కూల్చివేయాలి.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

విగ్రహ తొలగింపు వంటి సున్నితమైన అంశాలపై ప్రజలతో, సంఘాలతో చర్చించిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలి. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోకుండా అందరికీ ఒకే రకమైన నిబంధనలు అమలు చేయాలి.

రహదారి విస్తరణ పేరుతో ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలు వద్దని, ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని నిరసనకారులు విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న సంఘాలు బీఎస్పీ, డీఎస్పీ, ఎంఆర్పీఎస్, టీఎంఆర్పీఎస్, సీపీఎం, సీపీఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, ఎల్హెచ్పీఎస్, జీవీఎస్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం, బీసీ-ఎస్సీ-ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ప్రజాపంట్ తో పాటు పలు కుల సంఘాలు మరియు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైకోర్టు స్టే తో మళ్లీ విధులోకి,మెదక్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ

**బాధ్యతలు స్వీకరించిన, సర్పంచ్ కొండి రాజలక్ష్మిస్వామి**

**జులై 25 (సీ కే న్యూస్) చేగుంట**

ముందుగా నా పొలంపల్లి పంచాయతీ పాలకవర్గానికి గ్రామ ప్రజలకు అన్ని పార్టీల నాయకులకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు, కొండి రాజ్యలక్ష్మి స్వామి సర్పంచ్,

గ్రామ అభివృద్ధి నిధులు, పథకాల అమలులో దుర్వినియోగం జరిగింది, అనే ఆరోపణలతో జిల్లా కలెక్టర్ సర్పంచ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఘటన 10,07,2026 నాడు వివరాల ప్రకారం,నిధుల వినియోగంలో అవకతవకలు, నిబంధనలు ఉల్లంఘించడం అని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు : సర్పంచ్ రాజ్యలక్ష్మి

స్పెన్షన్‌ను సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు,

కోర్టు వాదనలు విన్న తర్వాత హైకోర్టు, తుది తీర్పునిచ్చింది యధావిధిగా సర్పంచ్‌గా కొనసాగించాలి, అంటూ స్టే ఆర్డర్ ఇచ్చింది.

కలెక్టర్ కు స్టే ఇవ్వడంతో సస్పెన్షన్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేయడం. దీనితో సర్పంచ్‌పై వేటు తాత్కాలికంగా తొలగిపోయింది.

హైకోర్టు స్టే రావడంతో సర్పంచ్ తిరిగి విధుల్లో హాజరయ్యారు,

ప్రస్తుతం ఆయన యధావిధిగా గ్రామ పంచాయతీ సమావేశాలు, నిధుల సంతకాలు, అభివృద్ధి పనులు చేయనున్నారు, హైకోర్టు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నాపై విధించిన సస్పెన్షన్ ను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, అనంతరం సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, మాట్లాడుతూ నాపై కొన్ని కొన్ని దుష్ట శక్తులు తప్పుడు సమాచారాలతో ఫిర్యాదులు చేశారు, చివరికి న్యాయమే గెలిచింది, నన్ను ఎన్నుకుంది పొలంపల్లి గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాను అని అన్నారు, గ్రామ అభివృద్ధి కోసం అన్ని పార్టీల నాయకులు గ్రామ పెద్దలు సహకరించి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలి, ఏప్పటికైనా తప్పుడు ఫిర్యాదులతో వస్తే చట్టపరమైన గుణపాఠం ప్రజలే తీర్పు తీరుస్తారని వారు హెచ్చరించారు, మరోసారి గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గ్రామ పెద్దలకు వివిధ పార్టీల నాయకులకు యువకులకు గ్రామ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటేష్, మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, పులిమామిడి రాజు, కుమ్మరి యాదగిరి, యాట సత్యం, మరబోయిన ఐలయ్య, యాట ఆంజనేయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,




## కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- సీఎంకు పోస్టు కార్డుల ద్వారా టీఎస్ యుటీఎఫ్ వినతి
- 29 రోజుల సమ్మె వేతనాలు చెల్లించాలి




**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 25 2026**: కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యుటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి పోస్టు కార్డుల ద్వారా వినతిపత్రాలు పంపే కార్యక్రమాన్ని శనివారం ఏన్కూరు మండల కేంద్రంలో టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్షుడు బి. రామ్‌చంద్, ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు దశాబ్దాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు వారి సేవలను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న హెల్త్ కార్డులను వీరికీ వర్తింపజేయడంతో పాటు ఇతర ఉపాధ్యాయులకు అమలులో ఉన్న అన్ని రకాల సెలవులను వీరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

గతంలో చేపట్టిన సమ్మెకు సంబంధించిన 29 రోజుల వేతనాలను చెల్లించాలని, కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న కేర్‌టేకర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పోస్టు కార్డు ఉద్యమానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు రాఘవరావు, శ్రీదేవి, శంకర్రావు, నరసింహారావు, దివ్య, కేజీబీవీ ఇన్‌చార్జి శ్రవంతి, విజేత, మంగతాయి, నీలావతి, శైలజ, రాధిక, అపర్ణ, సరిత, కవిత, స్వరూప, జ్యోతి, తులసి, మంగమ్మ, ప్రసాద్, శివాజీ, సుమన్, లత, హరిత తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం గ్రామ సభలో ఎల్ నినోపై అవగాహన కార్యక్రమం

**సర్పంచ్ తాళ్లూరి స్వప్న ఆధ్వర్యంలో గ్రామ సభ -- మెట్ట పంటలు, నీటి సంరక్షణపై రైతులకు కీలక సూచనలు**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామ పంచాయతీలో ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు చేశారు.లి

అధికారులు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే మెట్ట పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా పెసర, మినుములు, కందులు, శనగ, నువ్వులు, జొన్న, సజ్జ, రాగులు వంటి పంటలను సాగు చేయడం వల్ల తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు పొందవచ్చని వివరించారు.అలాగే రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని, ప్రతి రైతు తమ బోరు వద్ద ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగేందుకుదోహదపడుతుందని తెలిపారు. పశువులకు భవిష్యత్తులో మేత కొరత ఏర్పడకుండా ఉండేందుకు జొన్న, జాడు, పశుగడ్డి వంటి మేత పంటలను ముందస్తుగా సాగు చేయాలని, అలాగే అంతర పంటలు (ఇంటర్ క్రాపింగ్) సాగు చేయడం ద్వారా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చని అధికారులు రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి, ఏ ఈ ఓ కార్తీక్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) సాయి శ్రీధర్, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ రామ్జీ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి విష్ణు, టి ఏ కృష్ణయ్య, గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి, వార్డు సభ్యులు తోటకూరి హరీష్, గ్రామ పెద్దలు తాళ్లూరి రమేష్, మండేపూడి కిషన్ రావు, తన్నీరు పుల్లారావు,సింగ్ కిశోర్, ముల్లంగి కోటయ్య, అలవాల నాగేశ్వరావు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ మున్సిపల్ విద్యుత్ కార్మికుడికి విద్యుత్ షాక్

- సకాలంలో సీపీఆర్ చేసిన కౌన్సిలర్ రాజు మెరుగైన చికిత్సకు లిమ్స్ హాస్పిటల్ కు తరలింపు



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 25:**షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఢిల్లీ వరల్డ్ పాఠశాల సమీపంలో శనివారం ఉదయం విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ విద్యుత్ విభాగం కార్మికుడు శ్రీ భూషణ్ లింగం విద్యుత్ స్తంభంపై పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై నిచ్చెనపై నుండి కింద పడ్డారు సమీపంలో ఉన్న 5వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ రాజు నాయక్ వెంటనే స్పందించి అపస్మారక స్థితిలో ఉన్న కార్మికుడికి సకాలంలో సీపీఆర్ అందించారు. అనంతరం తోటి మున్సిపల్ సిబ్బంది మరియు అధికారుల సహాయంతో క్షతగాత్రుడిని షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ శ్రీ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ శ్రీ అందె మోహన్, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సునీతా రెడ్డి, కౌన్సిలర్ రాజు నాయక్ తదితరులు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన చేరుకుని కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ అందె మోహన్ ఆధ్వర్యంలో కార్మికుడు భూషణ్ లింగంను శంషాబాద్ లిమ్స్ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సునీతా రెడ్డి మాట్లాడుతూ..విధి నిర్వహణలో జరిగిన ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్మికుడికి మెరుగైన వైద్యం అందించేందుకు మున్సిపాలిటీ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లో ఉచిత అల్పాహార పథకాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపది .

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని మత్కేపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత అల్పాహార (ఫ్రీ బ్రేక్‌ఫాస్ట్) పథకాన్ని హరే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో ప్రారంభించారు.

విద్యార్థుల చదువుకు ఆకలి అడ్డంకిగా మారకుండా, వారికి ప్రతిరోజూ పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారాన్ని అందించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.

ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపది గారు, ఉప సర్పంచ్ పగడాల పుల్లమ్మ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి విద్యార్థి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

అనంతరం గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ప్రీ-ప్రైమరీ పాఠశాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింశెట్టి శ్రీనివాసరావు బొల్లకొండ రామారావు , బోలికొండ మధు , గ్రామ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి , గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బండి అప్పారావు , ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలీస్ అక్క కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 25,** మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ అక్క కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లాలో అమలు చేయనున్న పోలీస్ అక్క కార్యక్రమంపై శనివారం జిల్లా పోలీసు కార్యాలయం లో మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నియమితులైన మహిళా కానిస్టేబుళ్లు పోలీస్ అక్కలుగా విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని అన్నారు.

మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ర్యాగింగ్, బుల్లీయింగ్, ఈవ్‌టీజింగ్, స్టాకింగ్, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేసేలా విశ్వాసం కల్పించాలని పేర్కొన్నారు.

నేరాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత షీ టీమ్, ఎస్‌హెచ్‌వోలకు తెలియజేసి చట్టపరమైన చర్యలు తీసుకునేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ మహిళా పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు.

సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, షీటీమ్ ఎస్‌హెచ్‌వో రమాదేవి, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నమెంట్ జూనియర్ కళాశాల మల్దకల్‌కు నేమ్ బోర్డును విరాళంగా అందజేసిన పూర్వ విద్యార్థి....




**మల్దకల్, 25 జూలై 2026:** ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్దకల్‌లో 2006--08 బైపీసీ బ్యాచ్‌లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అరగిద్ద గ్రామ సర్పంచ్‌గా సేవలందిస్తున్న శ్రీ బాలకృష్ణ కళాశాలకు పెయింటింగ్‌తో కూడిన కళాశాల నేమ్ బోర్డును విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీలత శ్రీ బాలకృష్ణ ని శాలువాతో ఘనంగా సత్కరించి, కళాశాల అభివృద్ధికి అందించిన ఈ విలువైన సహకారానికి కళాశాల తరపున, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

తన మాతృ విద్యాసంస్థ పట్ల శ్రీ బాలకృష్ణ చూపిన అభిమానం, సేవాభావం ఇతర పూర్వ విద్యార్థులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కళాశాల అభివృద్ధికి అందాలని ఆకాంక్షించారు

## అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ...



**మల్దకల్ సీ కే న్యూస్ జులై 25:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నేతివానిపల్లి తండా గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ అంగన్‌వాడీ చిన్నారులకు దుస్తులను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్య ఎంతో చక్కగా అందుతుందని కొనియాడారు. ప్రభుత్వాలు అందిస్తున్న ఇలాంటి ప్రోత్సాహకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని,పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు,వార్డు సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజన జిల్లాలో అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు..







- విద్యానగర్‌లో బఫర్ జోన్‌లో సెల్లార్ నిర్మాణం..
- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 25:** చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో బఫర్ జోన్‌లో అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవన నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 51/4లో డీటీసీపీ అనుమతులు లేకుండానే సెల్లార్‌తో కూడిన జీం3 భవనం నిర్మిస్తున్నారని, గిరిజన ప్రాంత చట్టాలను ఉల్లంఘిస్తూ పనులు కొనసాగుతున్నాయని వారు పేర్కొంటున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, గత రెండు నెలలుగా ఈ నిర్మాణంపై పలు దినపత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. అధికారులు నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నప్పటికీ, నిర్మాణ పనులు మాత్రం నిరాటంకంగా కొనసాగుతున్నాయని అంటున్నారు. నిర్మాణ సామగ్రి, భారీ వాహనాల రాకపోకల కారణంగా విద్యానగర్ ప్రధాన రహదారి బురదమయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ స్థలానికి సమీపంలో రద్దీగా ఉండే బ్యాంకు ఉండటంతో ప్రజల రాకపోకలకు మరింత అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించలేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోయిందని పేర్కొంటున్నారు.

జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా పంచాయతీ అధికారి తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ధారించుకో వాలి




- విద్యార్థులు లక్ష్యంపై దృష్టి పెట్టాలి...
- షాద్‌నగర్ జోన్ డీసీపీ సిహెచ్ శిరీష రాఘవేంద్ర
- సైబర్ భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన

**షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జులై 25** : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను షాద్‌నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సి. హెచ్. శిరీష రాఘవేంద్ర శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి పలు విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు తమ పూర్తి దృష్టిని చదువుపైనే కేంద్రీకరించాలని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని డీసీపీ సూచించారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని హితవు పలికారు. విద్యార్థినులకు సైబర్ భద్రత, డ్రగ్స్ (మాదకద్రవ్యాల) వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు.

?ధైర్యంగా ఫిర్యాదు చేయాలి: ఏవైనా వేధింపులు, బెదిరింపులు (ర్యాగింగ్/బిల్డింగ్) లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైతే ఎలాంటి సంకోచం లేకుండా తక్షణమే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు.

?అంతకుముందు కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను కూడా ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నర్సయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్నాథపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జగన్నాథపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అల్పాహార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న ప్రారంభించారు.లి

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆకలితో తరగతులకు హాజరుకాకుండా, ఉదయం నుంచే పోషకాహారం అందించి వారి ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.లి

విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన అల్పాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి తోడ్పాటు అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.లి

ఈ కార్యక్రమంలో.. వార్డు సభ్యురాలు తన్నీరు రమ, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ, ఆయా యరమల పద్మ, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

- డా. జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ఎల్‌నినో నిపుణుల కమిటీ చైర్మన్



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ఎల్‌నినో నిపుణుల కమిటీ చైర్మన్ డా. జిల్లెల చిన్నారెడ్డి సూచించారు.

శనివారం ఉదయం వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామంలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నిర్వహించిన గ్రామసభకు డా. జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డా. జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ.. పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవడంతో పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సూచనల మేరకు వరికి బదులుగా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, నూనెగింజలు, ఇతర ఉద్యాన పంటలను సాగు చేయాలని సూచించారు.

ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టడంతో పాటు నీటి పొదుపు చర్యలు చేపట్టాలన్నారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో ఉపాధి హామీ పనులను ఏడాది పొడవునా కొనసాగించి ప్రజలకు ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరామని తెలిపారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఉపాధి హామీ పనులు కొనసాగించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు, సరైన వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చున్నారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం, భూగర్భ జలాల పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చి నీటి వనరులను పెంచాలని సూచించారు.

వరికి బదులుగా చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, రైతులకు అవసరమైన సమాచారం, సలహాల కోసం జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, మండల అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాటలు బోధిస్తున్న, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ప్రతి విద్యార్థి అవసరం



**జూలై 25 సీ కే న్యూస్ చేగుంట:**విద్యార్థులు క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, అప్పుడే భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తారు, మంచి మార్గం ఏర్పడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.

శనివారం జిల్లాలోని చేగుంట మండల పరిధిలో గల కేజీబీవీని కలెక్టర్ సందర్శించారు. ముందుగా 06,07 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు, 08 వరకు టేబుల్స్ చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతిలో అన్ అకాడమీ తరగతులను పరిశీలించారు, ఫాస్ట్ మ్యాథ్స్, గెట్ రైట్ పుస్తకాల ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు కొన్ని కంప్యూటర్లు మరమ్మతులు గురి కాబడినవని కలెక్టర్ తెలుసుకొని వెంటనే బాగు చేయించి అందరికీ ఆన్ అకాడమీ అందుబాటులో తీసుకురావాలన్నారు.

.ప్రణాళికా ప్రకారంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్నీ బోధించాలన్నారు సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులు ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, బి డబ్ల్యు ఓ హేమా భార్గవి, ఎంపీడీవో చెన్నారెడ్డి,గణాంక అధికారి నవీన్, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ధారించుకో వాలి

- విద్యార్థులు లక్ష్యంపై దృష్టి పెట్టాలి...
- షాద్‌నగర్ జోన్ డీసీపీ సిహెచ్ శిరీష రాఘవేంద్ర
- సైబర్ భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన




**షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జులై 25 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను షాద్‌నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సి. హెచ్. శిరీష రాఘవేంద్ర శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి పలు విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు తమ పూర్తి దృష్టిని చదువుపైనే కేంద్రీకరించాలని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని డీసీపీ సూచించారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని హితవు పలికారు. విద్యార్థినులకు సైబర్ భద్రత, డ్రగ్స్ (మాదకద్రవ్యాల) వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు.

ధైర్యంగా ఫిర్యాదు చేయాలి: ఏవైనా వేధింపులు, బెదిరింపులు (ర్యాగింగ్/బిల్డింగ్) లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైతే ఎలాంటి సంకోచం లేకుండా తక్షణమే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు.

అంతకుముందు కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను కూడా ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నర్సయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువతి మృతి



**,షాద్ నగర్ నియోజకవర్గ సీ కే న్యూస్ ప్రతినిధి,జులై 25:** కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఓ యువతి మృతి చెందిన సంఘటన కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం రాజేంద్రనగర్ శాస్త్రీపురానికి చెందిన కైరా ఉన్నిసా కుమార్తె సానియా బేగం (20)కు పలకనుమాకు చెందిన మహమ్మద్ మునీర్ (24)తో రెండు నెలల క్రితం నిశ్చితార్థం జరిగింది శుక్రవారం ఉదయం సానియా బేగం మునీర్ ఇద్దరూ కలిసి జేపీ దర్గాకు వెళ్లి తిరిగి బైక్‌పై ఇంటికి వస్తుండగా తిమ్మాపూర్ సమీపంలోని హిల్ కంపెనీ వద్ద వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది ఈ ప్రమాదంలో సానియా బేగం తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా మునీర్‌కు చేతులు కాళ్లకు గాయాలయ్యాయి సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు పోలీసులు తెలిపారు.

# స్పందించిన అధికారులు... అభినందిస్తున్న ప్రజలు

- షాద్‌నగర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాల వద్ద బ్యానర్లు తొలగింపు
- ట్రాఫిక్‌కు అడ్డంకులు తొలగడంతో ప్రజల్లో హర్షం

**షాద్ నగర్ నియోజకవర్గ సి కే న్యూస్ ప్రతినిధి జులై 25:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రధాన చౌరస్తాలో మహనీయుల విగ్రహాల చుట్టూ ఎలాంటి బ్యానర్లు లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కనిపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాల వద్ద అనధికార బ్యానర్లు లేకపోవడంతో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా వాహనాలు సాఫీగా రాకపోకలు సాగిస్తున్నాయి.

మహనీయుల విగ్రహాలు వారి ఆదర్శాలకు ప్రతీకలుగా ఉండాలని, ప్రచార బ్యానర్లకు వేదికలుగా మారకూడదనే ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా అధికారులు తీసుకుంటున్న చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు. ముఖ్యంగా చౌరస్తాలో రహదారి స్పష్టంగా కనిపించడం వల్ల ప్రమాదాల అవకాశాలు తగ్గాయని వాహనదారులు చెబుతున్నారు.

ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని




విగ్రహాల వద్ద అనధికార బ్యానర్లను అనుమతించకుండా చర్యలు తీసుకుంటున్న సంబంధిత అధికారులు, మున్సిపల్ యంత్రాంగం, ట్రాఫిక్ పోలీసులకు స్థానికులు ప్రత్యేకంగా వందనాలు తెలిపారు.

"మహనీయులకు నిజమైన గౌరవం వారి విగ్రహాలను బ్యానర్ల నుంచి కాపాడటంలోనే ఉంది... ప్రజల ప్రాణాలను రక్షించే ప్రతి చర్య అభినందనీయం.

## షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులని పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుంది**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**75 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**

**లబ్ధిదారులకు మొత్తం రూ.75,83,700 విలువైన చెక్కులను అందజేత**

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 25 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఫరూఖ్ నగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది, షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 46 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.75,83,700 విలువైన చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, తహసీల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్, రాజు నాయక్, దిలీప్, ముబారక్ అలీ ఖాన్, చిలకమర్రి సర్పంచ్ రవీందర్ రెడ్డి, సాదిక్, పాషా, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాబు కాబోతున్న షాద్‌నగర్ చౌరస్తా



- జూలై 27 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం
- షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఆర్. సరిత
- షాద్‌నగర్ అక్రమ ఆక్రమణలు తొలగించేందుకు అధికారుల నిర్ణయం
- విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపునకు ఆదేశాలు
- ట్రాఫిక్ రద్దీ నివారణకు సమన్వయంతో చర్యలు
- రోడ్డు విస్తరణ పూర్తయ్యే వరకు ఆర్టీసీ బస్సులకు యూటర్న్
- షాద్‌నగర్ చౌరస్తాను ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యం

**షాద్‌నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి జూలై 25:**షాద్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రోడ్డు విస్తరణ, జంక్షన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఆర్. సరిత ఆదేశించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన ఉత్తర్వులను ఆమె మీడియాకు శనివారం విడుదల చేశారు. ఈ మేరకు జూలై 24న సంబంధిత శాఖల అధికారులకు లేఖ జారీ చేశారు. కోతూర్ -- సోలీపూర్ రహదారి గతంలో పాత ఎన్‌హెచ్-7లో భాగంగా ఉండగా, ప్రస్తుతం స్టేట్ హైవేగా మారి నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చెందింది. అయితే షాద్‌నగర్ చౌరస్తా వద్ద ఆక్రమణల కారణంగా రహదారి వెడల్పు తగ్గిపోయి తీవ్ర ట్రాఫిక్ రద్దీ, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజాప్రతినిధులు, స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జూలై 3న సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో పలు అక్రమ ఆక్రమణలను గుర్తించారు. అనంతరం జూలై 22న షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమావేశంలో ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానికులు చౌరస్తా వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. 2020 నుంచి 2025 మధ్య చౌరస్తాలో సుమారు 9 ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు సమావేశంలో పేర్కొన్నారు.

రోడ్డు మార్జిన్లలో అక్రమ ఆక్రమణలు, వాణిజ్య సముదాయాల ముందు వాహనాల విచ్చలవిడి పార్కింగ్ కారణంగా వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని అధికారులు గుర్తించారు. చౌరస్తా వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను అవసరమైతే నిబంధనల ప్రకారం తాత్కాలికంగా అనువైన ప్రాంతానికి తరలించాలని కొందరు సూచించారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్, మున్సిపల్, టీజీఎస్‌ఎస్‌పీడీసీఎల్ శాఖల అధికారులు సమన్వయంతో జూలై 27 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించేందుకు అంగీకరించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న అక్రమ ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగించాలని, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను నిబంధనల ప్రకారం తరలించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆక్రమణల తొలగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తహసీల్దార్, ఫరూక్‌నగర్ మండల రెవిన్యూ మరియు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ అధికారులు సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యే వరకు హైదరాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు పరిగిరోడ్డులోని పోచమ్మ ఆలయం వద్ద యూటర్న్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కోరారు. షాద్‌నగర్ చౌరస్తాను సురక్షితంగా, ప్రమాద రహితంగా మార్చే లక్ష్యంతో ఆక్రమణల తొలగింపు, రోడ్డు విస్తరణ, జంక్షన్ అభివృద్ధి పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో సరిత ఆదేశించారు.

## శ్రావణమాసం తొలి ఏకాదశి సందర్భంగా గద్వాల నది అగ్రహారంలో వెంకటేశ్వర స్వామి ని దర్శనం చేసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు....



**గద్వాల జిల్లా జూలై 25:** శ్రావణమాసం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గద్వాల జిల్లా, నది అగ్రహారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గద్వాల నియోజకవర్గం ప్రజల సుఖసంతోషాల కోసం,కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,అల్వాల రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, గుడ్డందొడ్డి నర్సిములు, ఖ.శ్రీనివాసులు, అయ్యప్ప, ఈశ్వరన్న, జంగిలప్ప, రాధాకృష్ణ,బిల్డర్ రామకృష్ణ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ు

## నీట్ అవకతవకలపై కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**వనపర్తి జిల్లా కేంద్రంలో నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి విద్యార్థులకు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ప్రశ్నాపత్రం లీక్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షా వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని కోరారు. విద్యార్థుల ఆందోళనలపై పోలీసుల బలప్రయోగాన్ని ఖండించారు. ఈ ఘటనకు రాజకీయ, పరిపాలనా బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ బేషరతుగా రాజీనామా చేసి, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, యువకులు, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు ఒక్క మొక్క నాటాలి: సర్పంచ్ పూనెం కృష్ణ.





**అనుమతి లేకుండా చెట్లు నరికితే కఠిన చర్యలు: అటవీ శాఖ రేంజ్ అధికారి జస్వంత్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 25,** పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేయడం, భద్రాచలాన్ని పచ్చని పట్టణంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఈ ఏడాది నాటేందుకు తీసుకువచ్చిన వివిధ రకాల భారీ నీడనిచ్చే మొక్కలను శనివారం గ్రీన్ భద్రాద్రి సభ్యులు, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పరిశీలించారు. మొక్కల నాణ్యత, సంరక్షణ, నాటే ప్రాంతాల ఎంపిక, నిర్వహణతో పాటు రాబోయే వృక్షారోపణ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ, గ్రీన్ భద్రాద్రి చేపట్టే ప్రతి పర్యావరణ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ, ఉపాధి హామీ పథకం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకుంటేనే భద్రాచలాన్ని పచ్చని, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని అన్నారు.

అటవీ శాఖ రేంజ్ అధికారి జస్వంత్ మాట్లాడుతూ, సంబంధిత శాఖ అనుమతి లేకుండా చెట్లను నరికితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు జరిమానాలు కూడా విధిస్తామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు ఆర్. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణవ్యాప్తంగా విస్తృత స్థాయిలో మొక్కలు నాటేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ కృష్ణ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి లక్ష్మీ సావిత్రి, మాజీ అధ్యక్షులు గోళ్ళ భూపతి రావు, కామిశెట్టి కృష్ణార్జున రావు, బోనాల నాగ సూర్యనారాయణ, బెల్లంకొండ రాంబాబు, ఉమాశంకర్ నాయుడు, ప్రజా సంబంధాల అధికారి సంపత్, అటవీ శాఖ అధికారులు, వార్డు సభ్యులు, వృక్ష ప్రేమికులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమం ముగింపులో "ప్రతి పౌరుడు ఒక్క మొక్క నాటుదాం -- పచ్చని భద్రాద్రిని నిర్మిద్దాం" అనే నినాదంతో మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశారు.

# 100% శాతం సర్ ప్రక్రియ పూర్తి చేయాలి

- వికలాంగుల రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ముత్తినేని వీరయ్య



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** గరిడేపల్లి మండలంలో వందకు వందశాతం సర్ పక్రియను పూర్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు . శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నేను వీఆర్వో కిషోర్ బాధ్యతలు చేపట్టామని నియోజకవర్గ పరిధిలో వందకు వందశాతం సర్ ప్రక్రియను పూర్తి చేయడమే మా లక్ష్యం అన్నారు. అందులో భాగంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో,మంత్రి గారి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ద్వారా నియోజకవర్గంలో సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఓ పక్క మంత్రిగా మరోపక్క మండలాల్లో నిత్యము జూమ్ మీటింగ్ల ద్వారా, ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణుల దిశ నిర్దేశించిడం వలన దేశములో ఎక్కడ ఇంత పెద్ద సంఖ్యలో సర్ ప్రక్రియ పూర్తి స్థాయిలో జరగలేదని అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషే కారణమన్నారు.దాని కోసం నియోజకవర్గంలోని అందరూ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు, మాజీ ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ, అందరి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 31 బూతులకు గాను 137 బూతుల్లో 100కు 100% పూర్తి చేయడం జరిగిందన్నారు. 174 బూతుల్లో కూడా ఒకటి అర ఓట్లు మాత్రమే మిగిలాయని, మొత్తం నియోజకవర్గంలో 1.96 మాత్రమే పెండింగ్ ఉందనితెలిపారు. దాన్ని కూడా పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి బాల్దూరు సందీప్ ఎడవెల్లి ఉపేందర్ రెడ్డి కొలిపాక లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలంలో 101 కిలోల డ్రై గంజాయి స్వాధీనం.

- నలుగురు నిందితుల అరెస్ట్..
- ఎర్టిగా కారు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 25,**భద్రాచలం పట్టణ పోలీసుల వాహన తనిఖీల్లో భారీగా డ్రై గంజాయి పట్టుబడింది. శనివారం మధ్యాహ్నం కూనవరం రోడ్డులోని వీరభద్రం ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో 101 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

భద్రాచలం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో కర్ణాటక రిజిస్ట్రేషన్ నంబర్ కే ఏ-03-ఎన్ ఆర్-5892 గల మారుతి ఎర్టిగా కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గుర్తించారు. ఈ సందర్భంగా వాహనంతో పాటు ఐదు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టైన నిందితులు సలీం పాషా (53), ఈ. రాజేంద్ర ప్రసాద్ (34), ఎం.డి. అర్బాజ్ హుస్సేన్ (22), ఎస్. గుల్జార్ (35)గా పోలీసులు వెల్లడించారు. వీరిలో ఇద్దరు కర్ణాటకకు, ఒకరు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందినవారు.

ప్రాథమిక విచారణలో ఆంధ్రప్రదేశ్‌లోని మోతుగూడెం ప్రాంతం నుంచి డ్రై గంజాయిని భద్రాచలం--ఖమ్మం మార్గం గుండా కర్ణాటక రాజధాని బెంగళూరుకు రోడ్డు మార్గంలో తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ఈ దాడిలో సీఐ రహీమున్నీసా, ఎస్ఐ సీతారామరాజు, హెడ్ కానిస్టేబుల్ కరీమ్‌తో పాటు పోలీసు సిబ్బంది భద్రం, సీతారాం, రాకేష్, రవి పాల్గొన్నారు.

# గ్రామస్తుల అవసరాల మేరకు నూతన బోరు ఏర్పాటు

- కల్మల్ చెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్నకల్మలచెరువు గ్రామపంచాయతీకి నీళ్ల సమస్య కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మరియు అందరి అవసరాల దృష్టి గ్రామపంచాయతీ ఆవరణంలో బోరు వేయించిన మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను మరియు ఉప సర్పంచ్ కందుకూరు కృష్ణారెడ్డి నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగింది కల్మలచెరువు సెంటర్లో నీటి సమస్య ఉన్నందువల్ల గ్రామస్తుల కొరకు ఇతర గ్రామాల నుంచి వచ్చే వారి కొరకు మంచినీటి ఏర్పాటు సౌకర్యం చేయటం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారగాని మౌనిక మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




- 6, 7, 8 తరగతుల విద్యార్థుల ప్రవేశాలకు అవకాశం
- ఈ నెల 27, 28 తేదీల్లో దరఖాస్తుల స్వీకరణ.. 30న ప్రవేశ పరీక్ష

**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 25 2026:** ఖమ్మం జిల్లా పరిధిలోని తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 2026--27 విద్యా సంవత్సరానికి 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి పాఠశాల స్థాయి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు టి.జి.ఆర్.ఎస్. ఢ జె.సి. (బాలుర), ఏన్కూరు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి ఈ నెల 27, 28 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 30న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా పరిధిలోని టి.జి.ఆర్.ఎస్. ఢ జె.సి. (బాలుర), ఏన్కూరు పాఠశాలలో బాలురు, టి.జి.ఆర్.ఎస్. ఢ జె.సి. (బాలికల), వైరా పాఠశాలలో బాలికలు నిర్ణీత తేదీలు, సమయాల్లో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సంబంధిత గురుకుల విద్యాలయాలను సంప్రదించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

# నాగులవంచలో.. జల బిందెలకార్యక్రమం

**ముత్యాలమ్మ తల్లి, గ్రామ బొడ్రాయిలకు ఘనంగా పూజలు -- గ్రామమంతా భక్తి శోభాయాత్ర**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నాగులవంచ గ్రామంలో గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి -- శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి, గ్రామ బొడ్రాయిలకు ప్రత్యేక పూజలు, జలబిందెల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

గ్రామ మహిళలు తలపై జలకలశాలను మోసుకుంటూ డప్పు వాయిద్యాల నడుమ గ్రామ వీధుల గుండా భక్తి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామానికి సకాలంలో వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల జీవితాల్లో సిరిసంపదలు వెల్లివిరియాలని సామూహిక పూజలు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నారగాని రాంబాయి -- శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రకృతి అనుగ్రహంతో మంచి వర్షాలు కురిసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని కోరుకుంటూ సాంప్రదాయ జలబిందెల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిన్నమండవ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చిన్నమండవ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అల్పాహార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు ప్రారంభించారు

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆకలితో తరగతులకు హాజరుకాకుండా, ఉదయం నుంచే పోషకాహారం అందించి వారి ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.లి





విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన అల్పాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి తోడ్పాటు అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో.. ఉపసర్పంచ్ తంగిరాల మాధవి ,కాశీమాల లక్ష్మి మరియు ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పుల్లారావు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బోరు బావిలో పడి వ్యక్తి రైతు మృతి



**సి.కె న్యూస్ కొల్చారం నర్సాపూర్ :**మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ నేడు అనగా ఉసికె రాజశేఖర్ సన్నాఫ్ కిషన్ వయసు 36 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి వ్యవసాయం గ్రామం రాంపూర్ కొల్చారం మండలం గారిని తమరితో మనవి చేయునది ఏమనగా ఈరోజు తేదీ 25/07/2026 నాడు ఉదయం అందాజా 11 గంటల సమయంలో నేను మరియు మా నాన్న ఉసుకే కిషన్ సన్నాఫ్ లేట్ గంగయ్య వయసు 64 సంవత్సరాలు కులం ముదిరాజు వృత్తి వ్యవసాయం గార్లం ఇద్దరం కలిసి మా గ్రామ శివారులోని మా యొక్క వ్యవసాయ భూమి పక్కన గల నీటి క్వారీ నందు బోర్ మోటార్ దింపడానికి అని వెళ్ళినాము ఉదయం ఆందాజ 11: 30 నిమిషాల సమయంలో నేను పొలం వద్ద గల నీటి క్వారీ బొడ్డుపై ఉండగా మా నాన్న అగు కిషన్ బోరు మోటర్ దింపడానికి నీటి క్వారీ లో దిగి బోరు మోటర్ ను నీటిలో దింపుచుండగా ప్రమాదవశాత్తు నీటి క్వారీలో పడి మునిగిపోగా నేను ఒడ్డు పైనుండి చూసి వెంటనే నీటిలోకి దిగి మా నాన్నను ఒడ్డుకు తీసుకుని వచ్చి చికిత్స గురించి 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి అయినా మెదక్కు తీసుకొని రాగా డ్యూటీ డాక్టర్ గారు 12 :15 నిమిషాలకు చెక్ చేసి మా నాన్న చనిపోయాడు అని ధ్రువీకరించినాడు మా నాన్న ఉసికె కిషన్ గారు నీటి క్వారీ (నీటి గుంట )లోకి దిగి బోరు మోటార్ ను నీటిలో పెట్టే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడినందువలనే మరణించినాడు మా నాన్న కిషన్ మరణం పై మాకు ఎలాంటి అనుమానం లేదు కావున తమరు తగు విచారణ జరిపి చట్టరీత్య చర్య తీసుకోగలరని నా యొక్క మనవి.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**తొర్రూరు, సి కే న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గోపాలగిరి గ్రామంలో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ధర్మారపు మహేందర్ (40) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మద్యానికి బానిసైన అతడు తీవ్ర మనోవేదనకు గురై శుక్రవారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి సోదరుడు ధర్మారపు యాకయ్య, తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల మున్సిపాలిటీ పరిధిలో 21వార్డు.లో వీధిలైట్లోనూ దగ్గరుండి వేయిస్తున్న వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేశు ఎలక్ట్రిషన్ నాగేష్ దగ్గరుండి వీధిలైట్లను వేయించడం జరుగుతున్నది

# 9వ వార్డు రాఘవేంద్ర కాలనీ కి శాంక్షన్ అయిన బస్తీ దవఖాన

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల:** ఈరోజు గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ శ్రీ రామలింగేశ్వర కాంళ్లే ఆధ్వర్యంలో 9వ వార్డు రాఘవేంద్ర కాలనీ కి శాంక్షన్ అయిన బస్తీ దవఖాన నిర్మాణపు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి భర్త నరసింహులు యాదవ్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ మున్సిపల్ ఏఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ దవఖాన రావడం చాలా సంతోషకరమైన విషయం ఈ కాలనీలో ఉన్న ప్రజలందరికీ వార్డ్ కౌన్సిలర్ శ్రీ రామలింగేశ్వర కాంళ్లే గారి కృషితో అతి త్వరలో ఈ బస్తీ దవఖాన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఇక్కడ ఉన్నటువంటి ప్రజలందరికీ కూడా ఎల్లప్పుడూ వైద్య సేవలో అందే విధంగా కృషి చేస్తామన్నారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్ మూడో వార్డ్ కౌన్సిలర్ నాగులు యాదవ్ 9వ వార్డు ఆఫీసర్ శంకర్ నాయక్ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ సంభారి శ్రీమన్నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడం



రామకృష్ణ చిన్ని నాగరాజు మోషిన్ రిజ్వాన్ శ్రీనివాస్ యాదవ్ జగన్ శ్యాంసుందర్ రెడ్డి రాజేష్ గణేష్ వీరన్న షఫీ మహమ్మద్ రియాజ్ వలి మోషిన్ తదితర మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా పొలంపల్లి లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



**జులై (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొండి మల్లేశం ఆధ్వర్యంలో
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెన్నెలి నిర్మల సత్యం, టప్ప దుర్గయ్య, పులిమామిడి రాజు, యాట శివకుమార్, సిహెచ్ నర్సింలు, సోషల్ మీడియా కన్వీనర్ యట బాలకృష్ణ, కుక్కల శేఖర్, కూర్మ కుమార్, ఆంజనేయులు, కొండి సాదు, పి వెంకటేష్, పి నరేందర్, జి స్వామి, కిష్టయ్య, కిషన్, సిహెచ్ సత్యనారాయణ, బి స్వామి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## నిర్మల విద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆహార సమస్యలపై తనికి

మతం మారమని విద్యార్థులను బలవంతం చేయడం పై ఆరోపణలు






**కల్వకుర్తి జూలై 25(సి కె న్యూస్):-** కల్వకుర్తి లో ఉన్న నిర్మాల విద్యాలయంలో ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు తినే ఆహారంపై తనిఖీ చేయడం జరిగింది అక్కడ అన్నంలో పురుగులు రావడం కూరగాయలు తాజాగా లేకపోవడం పై తనిఖీ చేయడం జరిగింది విద్యార్థులతో మాట్లాడుతుండగా మరొక వార్త విద్యార్థులు కొత్త విషయాన్ని వెలుగులోకి తెచ్చారు ప్రతి ఆదివారం వాళ్ళ టీచర్స్ తో పాటు చర్చికి తీసుకెళ్తున్నారని ఎవరైనా మేము వెళ్ళాము అంటే వాళ్లకి శిక్ష ఇవ్వడం కొట్టడం తిట్టడం చేయడం లాంటివి జరుగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం ప్రార్థన కంటే ముందు బైబిల్ చదివిన తర్వాతనే అసెంబ్లీలో ప్రార్థన చేపిస్తున్నారు హిందు విద్యార్థులకు ఎలాంటి ఇష్టం లేకుండా గాని బలవంతంగా మతమార్పిడి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంపై కల్వకుర్తి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటికొండ ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ ఇట్లా మత్తమార్పిడి చేస్తున్న స్కూళ్లపైన మరియు సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చరన్ యాదవ్, శివరాం, భరద్వాజ్, నరసింహ, ప్రణీత్ గౌడ్, కార్తీక్, శివ . తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

**మల్లకల్ జులై 25:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎస్సై కే శ్రీహరి హెచ్చరిక
ఆటో డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పించిన ఎస్సై
చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడితే వాహనాలు సీజ్ చేస్తామని వెల్లడి
వాహన చోదకులు ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పక్కాగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మల్దకల్ ఎస్సై కే శ్రీహరి స్పష్టం చేశారు. మండల కేంద్రంలో రోజువారి కూలీలు తరలిస్తున్న ఆటోల ఓవర్‌లోడింగ్‌పై శనివారం ఆయన ప్రత్యేకంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను పిలిచి, ప్రమాదకర ప్రయాణాల వల్ల జరిగే నష్టాలను ఆయన క్షుణ్ణంగా వివరించి చెప్పారు.
కూలీలు భద్రతకే మొదటి ప్రాధాన్యత:
ఈ సందర్భంగా ఎస్సై శ్రీహరి ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ..లాభాల కోసం పరిమితికి మించి చిన్నారి విద్యార్థులను (బుడతలను) ఆటోలలో ఎక్కించుకోవడం అన్యాయమన్నారు. ఒక్కో వాహనంలో సామర్థ్యానికి మించి పిల్లలను కూర్చోబెట్టడం,వెనుక భాగంలో స్కూల్ బ్యాగులను వేలాడదీయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిమితి లోపే విద్యార్థులను సురక్షితంగా పాఠశాలలకు చేర్చాలని సూచించారు.
లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి:
ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, మరియు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని ఎస్సై స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలను పదే పదే ఉల్లంఘించే ఆటోలను తక్షణమే సీజ్ చేస్తామని తేల్చి చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై కే శ్రీహరితో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది, మండల పరిధిలోని



భీంపూర్ మండల కేంద్రంలో భీంపూర్, తాంసి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ దీూూ-2లతో మాజీ ఎంపీ సోయం బాపురావు గారితో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు
ూ×= ప్రక్రియపై కీలక సూచనలు చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు
ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న ూ×= ప్రక్రియపై దీూూ-2లతో సమీక్ష నిర్వహించి, ఆయా బూత్‌ల పరిధిలో ఓటర్ల వివరాల పరిశీలన, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రాబోయే రోజుల్లో పార్టీ బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు
ఈ సమావేశంలో భీంపూర్, తాంసి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, దీూూ-2లు,ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చేర్మెన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి,ఆత్మ చైర్మన్ కౌడల నారాయణ,భీంపూర్ మండల అధ్యక్షులు సుదర్శన్,తాంసి మండల అధ్యక్షుడు కౌడల సంతోష్, భీంపూర్ సర్పంచ్ రవీందర్, అర్లి సర్పంచ్ అశోక్, పిప్పలకోటి సర్పంచ్ దాసరి రమేష్,ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తన్వీర్ పటేల్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు నాయకులు అను పటేల్, మతీన్ పటేల్,శ్రీనివాస్,క్రిష్ణ,యండి.సద్దాం, ధనుంజయ్ ,సురేష్,కిషన్,రామన్న యాదవ్,రాజు,అనుపట్ల సంజీవ్, కరీం,ఖమర్ తదితరులు ఉన్నారు

# హైకోర్టు స్టే తో మళ్లీ విధులోకి,మెదక్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ

**బాధ్యతలు స్వీకరించిన, సర్పంచ్ కొండి రాజలక్ష్మిస్వామి**




**జులై 25 (సీ కే న్యూస్) చేగుంట:** ముందుగా నా పొలంపల్లి పంచాయతీ పాలకవర్గానికి గ్రామ ప్రజలకు అన్ని పార్టీల నాయకులకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు, కొండి రాజ్యలక్ష్మి స్వామి సర్పంచ్,
గ్రామ అభివృద్ధి నిధులు, పథకాల అమలులో దుర్వినియోగం జరిగింది, అనే ఆరోపణలతో జిల్లా కలెక్టర్ సర్పంచ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఘటన 10,07,2026 నాడు వివరాల ప్రకారం,
నిధుల వినియోగంలో అవకతవకలు, నిబంధనలు ఉల్లంఘించడం అని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు : సర్పంచ్ రాజ్యలక్ష్మి
స్పెన్షన్‌ను సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు,
కోర్టు వాదనలు విన్న తర్వాత హైకోర్టు, తుది తీర్పునిచ్చింది యధావిధిగా సర్పంచ్‌గా కొనసాగించాలి, అంటూ స్టే ఆర్డర్ ఇచ్చింది.
కలెక్టర్ కు స్టే ఇవ్వడంతో సస్పెన్షన్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేయడం. దీనితో సర్పంచ్‌పై వేటు తాత్కాలికంగా తొలగిపోయింది.
హైకోర్టు స్టే రావడంతో సర్పంచ్ తిరిగి విధుల్లో హాజరయ్యారు,
ప్రస్తుతం ఆయన యధావిధిగా గ్రామ పంచాయతీ సమావేశాలు, నిధుల సంతకాలు, అభివృద్ధి పనులు చేయనున్నారు, హైకోర్టు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నాపై విధించిన సస్పెన్షన్ ను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, అనంతరం సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, మాట్లాడుతూ నాపై కొన్ని కొన్ని దుష్ట శక్తులు తప్పుడు సమాచారాలతో ఫిర్యాదులు చేశారు, చివరికి న్యాయమే గెలిచింది, నన్ను ఎన్నుకుంది పొలంపల్లి గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాను అని అన్నారు, గ్రామ అభివృద్ధి కోసం అన్ని పార్టీల నాయకులు గ్రామ పెద్దలు సహకరించి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలి, ఏప్పటికైనా తప్పుడు ఫిర్యాదులతో వస్తే చట్టపరమైన గుణపాఠం ప్రజలే తీర్పు తీరుస్తారని వారు హెచ్చరించారు, మరోసారి గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గ్రామ పెద్దలకు వివిధ పార్టీల నాయకులకు యువకులకు గ్రామ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటేష్, మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, పులిమామిడి రాజు, కుమ్మరి యాదగిరి, యాట సత్యం, మరబోయిన ఐలయ్య, యాట ఆంజనేయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,

# గద్వాల తిరుపతి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని నదిఅగ్రహారం సమీపంలోని గద్వాల తిరుపతి శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు తొలి ఏకాదశి సందర్భంగా లిఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి లి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకొన్ని తీర్ద ప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది.
అనంతరం ఆలయ చైర్మన్ మరిడి శ్రీకాంత్ దంపతులు ఎమ్మెల్యే సతీమణి గారికిలి తులసి మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్లు రాధామ్మ రెడ్డి, మధుమతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

బి.యస్.కేశవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని శనివారం తోలి ఏకాదశి సందర్బంగా కృష్ణానది తీరన వెలసిన శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికీ బి.యస్.కేశవ్ అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు మహా మంగళహారతి నిర్వహించి స్వామి వారిని దర్శించుకొన్ని తీర్ద ప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది.
ఆలయ చైర్మన్ మరిడి శ్రీకాంత్ మరియు కమిటీ సభ్యులు లికేశవన్న మరియు కౌన్సిలర్ చిన్నరాముడు తులసి మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో :- కౌన్సిలర్ చిన్నరాముడు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డేకృష్ణ పెయింటర్ రాము మరియు ఆలయ కమిటీ చైర్మన్ మరిడిశ్రీకాంత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 25:** షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రతి శనివారం దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి మరియు దేవాలయంలో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. పట్టణానికి చెందిన పౌల్ట్రీ వ్యాపారవేత్త మురళీధర్ రావు దంపతులు పల్లకి సేవలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా కృష్ణారెడ్డి అనే భక్తులు వేయి రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,మంచనపల్లి శేఖర్ గౌడ్, శామ్,జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# "రామాయణ" రేంజ్

భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ అంచనాలున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'పై రోజురోజుకూ ఉత్కంఠ పెరుగుతోంది. నితీష్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా రూపొందుతున్న చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యష్ నటించనున్నారు. తాజాగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆసక్తికర సమాచారం వెలుగులోకి వచ్చింది. హాలీవుడ్ దిగ్గజ సంస్థ సోనీ పిక్చర్స్ ఈ చిత్ర అంతర్జాతీయ పంపిణీ బాధ్యతలను చేపట్టింది. హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ల తరహాలోనే ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయి రిలీజ్‌కు సోనీ పిక్చర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో నిజంగా ఆశ్చర్యపరిచే అంశం ఏంటంటే, కేవలం ప్రపంచవ్యాప్త ప్రచార కార్యక్రమాల కోసమే సోనీ పిక్చర్స్ దాదాపు రూ.235 కోట్లు వెచ్చించనుండగా, మేకర్స్ మరో రూ.140 కోట్లు అదనంగా జోడిస్తున్నారు. అంటే మొత్తంగా రూ.375 కోట్లు కేవలం పబ్లిసిటీ కోసమే ఖర్చు చేయనుండడం భారతీయ సినిమా చరిత్రలో ఇదే తొలిసారి కానుంది. ఏఆర్ రెహమాన్, హాన్స్ జిమ్మర్‌లాంటి ప్రపంచస్థాయి సంగీత దర్శకులు అందించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పాటు, ఐమాక్స్ ఫార్మాట్, అత్యున్నత స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇంతటి భారీబడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి ప్రచారంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల అంచనాలను ఎంతవరకు అందుకుంటుందో చూడాలి.

# వెడ్డింగ్ వైబ్స్

కరుప్పు సినిమాతో బలమైన కంబ్యాక్ ఇచ్చిన కోలీవుడ్ స్టార్ సూర్య, ఇప్పుడు దర్శకుడు వెంకీ అట్లూరితో కలిసి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ డ్రామా 'విశ్వనాథ్ అండ్ సన్స్' పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. మంచి బజ్ సొంతం చేసుకున్న చిత్రం నుంచి మేకర్స్ ఎప్పటికప్పుడు ఆసక్తికర అప్‌డేట్స్ ఇస్తున్నారు. తాజాగా వెడ్డింగ్ సాంగ్‌గా రెండో పాటను ప్రకటించిన మేకర్స్, ఈ పాటను సూర్య స్వయంగా తెలుగు, తమిళ్ రెండు భాషల్లోనూ ఆలపించినట్లు వెల్లడించారు. దీనికి ముందు లీడ్ జంటపై ఓ అందమైన పోస్టర్‌ను విడుదల చేసిన నిర్మాతలు, ఈ పాటను తాజాగా విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సెలబ్రేషన్ సాంగ్ ఫ్యాన్స్‌లో ప్రత్యేక వైబ్‌ను క్రియేట్ చేయనుందని చెప్పొచ్చు. పోస్టర్‌లో లీడ్ జంట సూపర్బ్‌గా కనిపిస్తుండగా, ఇద్దరి మధ్య చక్కటి కెమిస్ట్రీ కనిపిస్తోంది. జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్న చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సూర్య కంబ్యాక్ తర్వాత చేస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.



# ప్రీసేల్ హ్యాట్రిక్ విజయ్

అగ్ర కథానాయకుడు విజయ్ నటించిన యాక్షన్ ఎంటర్టైనర్ 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డు నెలకొల్పింది. ఆన్‌లైన్ ప్రీసేల్ బుకింగ్స్‌లో ఏకంగా 10 లక్షల టికెట్లు అమ్ముడవడంతో, వరుసగా మూడు చిత్రాల్లో ప్రీసేల్‌లోనే వన్ మిలియన్ మార్క్ దాటిన తొలి భారతీయ హీరోగా విజయ్ చరిత్ర సృష్టించారు. గతంలో ఆయన నటించిన 'వారిసు', 'ది గోట్' చిత్రాలు కూడా విడుదలకు ముందే 10 లక్షలకు పైగా టికెట్ల విక్రయాలతో ఈ ఘనత సాధించగా, ఇప్పుడు 'జన నాయగన్'తో విజయ్ హ్యాట్రిక్ నమోదు చేశారు.

కథ విషయానికొస్తే.. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) జైలు జీవితం గడుపుతుండగా, ఓ వ్యాపారవేత్తను హతమార్చే యత్నంలో జైలుపై దాడి చేసిన ముఠాను ఎదిరించి, నిజాయతీపరుడైన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సహకారంతో ఆగస్టు 15న క్షమాభిక్షతో విడుదలవుతాడు వెట్రి. అయితే వెంటనే ఆ అధికారి ప్రమాదవశాత్తు మరణించడంతో, అతని కుమార్తె విజ్జి (మమిత బైజు) బాధ్యతను వెట్రి తన భుజాన వేసుకుంటాడు. తల్లి దారుణ హత్యను చిన్నతనంలో చూసిన విజ్జి, భయంతో వణికిపోతూ ఉంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా తీర్చిదిద్ది సైన్యంలో చేర్పించాలని వెట్రి నిర్ణయించుకుని శిక్షణ ఇప్పిస్తాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని అంతం చేయడానికి ముఠాను పంపిస్తాడు. ఇంతకీ జాన్ హిమ్లర్ విజ్జిపై ఎందుకు కన్నేశాడన్నదే మిగతా కథ.






# తొందరపడను.. నిధి

సినిమా అవకాశాల విషయంలో తొందరపడటం లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేశారు. 'ఈశ్వరన్', 'భూమి','కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మరో సినిమా చేయలేదని, సరైన ప్రాజెక్టు కోసమే ఎదురు చూస్తున్నానని ఆమె చెప్పారు. అర్థవంతమైన పాత్రలు, మంచి దర్శకులతో సినిమాలు చేయాలన్నదే తన లక్ష్యమని, అలాంటి పాత్రలకు తమిళ ఇండస్ట్రీలో మంచి అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. తన జీవితంలో దేనికీ తొందరపడనని, పెళ్లి విషయంలోనూ అదేవైఖరి అనిచెప్పారు. మంచి ప్రాజెక్టులు వస్తే మాత్రమే ఒప్పుకుంటానని స్పష్టం చేశారు. 'హరి హర వీరమల్లు', 'ది రాజా సాబ్' చిత్రాల్లో స్టార్ హీరోలతో కలిసి పనిచేయడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.
ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాలతో బిజీగా ఉన్నానని, దీనివల్ల తమిళంలో నటించడం మిస్ అవుతున్నానని చెప్పారు. తన మనస్తత్వం సున్నితమైనదని, అందుకే భావోద్వేగాలను ఎక్కువగా బయటపెట్టనని, వృత్తిపరంగా మాత్రం చాలా కష్టపడతానని, ఇతర విషయాల్లో సోమరిననని చమత్కరించారు. ప్రస్తుతం రెండు ప్రాజెక్టుల గురించి చర్చలు జరుగుతున్నాయని, ఇంకా ఫైనల్ కాలేదని తెలిపారు. ప్రస్తుతం ఆమె 'మిరాయ' పార్ట్-2, హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్'లో నటించనున్నారు.

# మాస్ పోలీస్ ఆఫీసర్ లుక్

టాలీవుడ్‌లో అత్యంత లవబుల్ సీనియర్ హీరో వెంకీ మామ ప్రధాన పాత్రలో, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆదర్శ కుటుంబం'. ఈ ప్రాజెక్టులో నారా రోహిత్ కూడా కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈరోజు రోహిత్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో రోహిత్ డైనమిక్ లుక్‌లో దర్శనమివ్వగా, బ్యాక్‌గ్రౌండ్‌లో తెలంగాణ పోలీస్ బోర్డు స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆయన ఈ చిత్రంలో పోలీస్ పాత్ర పోషిస్తున్నట్టు అధికారికంగా నిర్ధారణ అయింది.

మాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రోహిత్ ప్రేక్షకులను అలరించనున్నారని చెప్పొచ్చు. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, హారికా హాసిని ప్రొడక్షన్స్ నిర్మాణం చేపడుతోంది. ఈ ఏడాది అక్టోబర్ 2న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. వెంకీ మామ, త్రివిక్రమ్ కాంబినేషన్‌పై ఇప్పటికే ఫ్యాన్స్‌లో మంచి అంచనాలు నెలకొన్న నేపథ్యంలో, రోహిత్ పోలీస్ లుక్ ఆసక్తిని మరింత పెంచింది. కుటుంబ కథాంశంతోపాటు యాక్షన్ ఎలిమెంట్స్ కూడా ఈ చిత్రంలో ఉండవచ్చని ఫ్యాన్స్ ఊహాగానాలు చేస్తున్నారు.




# వింటేజ్ కాదు.. కొత్త లుక్

టాలీవుడ్‌లో సీనియర్ స్టార్ హీరోలు తమదైన శైలిలో కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలకృష్ణ తన 111వ చిత్రంతో షూటింగ్ కొనసాగిస్తుండగా, ఇటీవల చిన్న గాయం కారణంగా కొద్దిరోజులు విశ్రాంతి తీసుకుంటున్నారు. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి తన 158వ చిత్రంతో బిజీగా ఉన్నారు. భారీ అంచనాల మధ్య సాగుతున్న ఈ రెండు ప్రాజెక్టుల మధ్య ఒక ఆసక్తికర పోలిక తెరపైకి వచ్చింది. సాధారణంగా సీనియర్ నటులను దర్శకులు గత చిత్రాల తరహాలో 'వింటేజ్' లుక్‌లో చూపిస్తారన్న అభిప్రాయం ఉంది. అయితే బాలకృష్ణ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న గోపీచంద్ మలినేని మాత్రం ఇకపై వింటేజ్ కాదు, పూర్తిగా 'న్యూ ఏజ్' బాలకృష్ణను ప్రేక్షకులకు పరిచయం చేస్తామని ఇప్పటికే స్పష్టం చేశారు.

ఇదే బాటలో మెగాస్టార్ చిత్రం కూడా సాగనుందని సమాచారం. అందులోనూ పాత తరహా ట్రీట్‌మెంట్ ఉండదని, పూర్తిగా కొత్త మెగాస్టార్‌ను చూపించే ప్రయత్నం జరుగుతోందని తెలుస్తోంది. దీంతో సీనియర్ స్టార్స్ నుంచి ఫ్యాన్స్‌కు ఈసారి పూర్తి భిన్నమైన, ఆధునిక వెర్షన్లు అందబోతున్నాయని చెప్పవచ్చు. ఇద్దరు దిగ్గజ నటుల చిత్రాలు ఏకకాలంలో ఈ కొత్త ప్రయోగానికి వేదికవుతుండటం విశేషం. ఈ మార్పు ప్రేక్షకుల్లో ఎలాంటి స్పందన తెస్తుందో చూడాలి.







# శ్రీ శ్రీ మ్యూజిక్ ట్రీట్

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న భారీ అంచనాల ప్రాజెక్టు 'శ్రీ శ్రీ' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి క్రేజ్‌ను సొంతం చేసుకుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ ప్రాజెక్టు నుంచి మేకర్స్ మరో ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. త్వరలో ఈ చిత్రం నుంచి సంగీత విందు అందించనున్నట్టు వెల్లడించారు. ఫస్ట్ సింగిల్ సాంగ్‌ను త్వరలో విడుదల చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండటంతో, పాట ఎలా ఉండబోతుందా అనే ఉత్కంఠ ఫ్యాన్స్‌లో నెలకొంది. దుల్కర్ సరసన అందాల తార పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండటంతో ఇద్దరి కెమిస్ట్రీపైనా మంచి బజ్ ఏర్పడింది. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రవి నేలకూడితి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో దీక్షిత్ శెట్టి కీలకపాత్రలో నటిస్తున్నారు. ఫస్ట్ లుక్‌తో ఆకట్టుకున్న ఈ ప్రాజెక్టు, ఇప్పుడు మ్యూజికల్ అప్‌డేట్‌తో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. సింగిల్ సాంగ్ ఎప్పుడు విడుదల చేస్తారన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

